క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 9న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి తెలిపారు. కేఎల్ఎన్ రెడ్డి కాలనీ, సుబేదారి పోలీసు స్టేషన్‌రోడ్డు, సుబేదారి రామాలయం ప్రాంతాల్లో ఉదయం 8.30నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు వాహనాల వేలం

కాజీపేట అర్బన్: వివిధ కేసుల్లో పట్టుబడిన బొలెరో, ద్విచక్ర వాహనానికి హనుమకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మంగళవారం వేలం పాట నిర్వహించనున్నట్లు హనుమకొండ ఎక్సైజ్ సీఐ రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు 50శాతం ధరావత్తు సొమ్మును చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 87126 59019 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ప్రశ్నించే వారినే బలపర్చండి



నయీంనగర్: రాష్ట్రంలో రానున్న ఖమ్మం - వరంగల్ - నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నానని, ప్రశ్నించే గొంతుకనే బలపర్చాలని ఏపీసీసీ మాజీ సభ్యుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బక్క జడ్సన్ కోరారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను మోసంచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొందపెట్టారని విమర్శించారు. సమావేశంలో ఎండీ.అంకుష్, చాగంటి అనిల్, తుల రవి తదితరులు పాల్గొన్నారు.

రన్నరప్‌గా జేఎన్ఎస్ వాలీబాల్ జట్టు



వరంగల్ స్పోర్ట్స్: కేఆర్ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఓపెన్ టు ఆల్ వాలీబాల్ పోటీల్లో జేఎన్ స్టేడియం జట్టు రన్నరప్‌గా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. మేడారం సమ్మక్క సారలమ్మ జట్టుతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో జేఎన్ఎస్ జట్టు పోటీపడి ద్వితీయ స్థానం దక్కించుకుంది. జట్టు సభ్యులతో పాటు డీఎస్ఏ కోచ్ జీవన్‌గౌడ్‌ను హనుమకొండలోని తన చాంబర్‌లో డీవైఎస్ఓ అశోక్ సోమవారం అభినందించారు.

ఆట వస్తువుల పంపిణీ



హన్మకొండ చౌరస్తా: లష్కర్‌బజార్‌లోని ప్రభుత్వ అర్బన్ రెసిడెన్షియల్ పిల్లలకు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ అనితారెడ్డి ఆట వస్తువులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు ఆటలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ, జగన్మోహన్, హాస్టల్ ఇన్‌చార్జ్ దీప, శ్రీనివాస్, ప్రసన్న కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌ల అందజేత



దేశాయిపేట: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉల్లాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్‌షిప్‌లను సోమవారం పంపిణీ చేశారు. 9, 10వ తరగతుల్లో సాధించిన మార్కుల ఆధారంగా ప్రతి పాఠశాలలో 10మంది విద్యార్థులను గుర్తించి ఒక్కొక్కరికి రూ.వేయి చొప్పున చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగమణి, క్రిష్ణయ్య, ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, సంపత్, నారాయణరెడ్డి, రమేష్, కరుణాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రమాదేవి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీకి సన్మానం



ఖిలా వరంగల్: ఉమ్మడి వరంగల్ జిల్లా నేషనల్ మెడికల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన ఫోర్ట్‌రోడ్డుకు చెందిన డాక్టర్ మైదం రాజును డాక్టర్ పులి అనిల్‌కుమార్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

ఎంజేపీని తరలించేందుకు యత్నం

● కాజీపేటలోనే ఉంచాలని స్థానికుల విజ్ఞప్తి

కాజీపేట: కాజీపేట పట్టణం 63వ డివిజన్ విద్యానగర్ కాలనీలోని మహాత్మా జ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాలను తరలించడానికి ప్రయత్నాలు జరుగుతుండడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఆరున్నరేళ్లుగా..

దాదాపు ఆరున్నర ఏళ్లుగా కొనసాగుతున్న గురుకులాన్ని మరో ప్రాంతానికి తరలించాలని సంబంధిత అధికారులు యత్నించడం విమర్శలకు తావిస్తోంది. వెనుకబడిన తరగతులకు చెందిన బాలుర వసతి గృహంలో చదువుతున్న విద్యార్థుల కోసం అన్ని వసతులతో కూడిన మోడల్ భవనాన్ని నిర్మించారు. కొద్దికాలంలోనే కాజీపేటకు ఎంజేపీ పాఠశాల మంజూరు కావడంతో ఈ భవనంలో ఉంటున్న విద్యార్థులను పక్కనే ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల తరగతి గదుల్లోకి తరలించి వసతి గృహాన్ని ఏర్పాటు చేసి ఈ భవనాన్ని ఎంజేపీగా ఏర్పాటు చేశారు.



కాజీపేట నుంచి తరలిపోనున్న గురుకులం

లా కళాశాల ఏర్పాటు కోసం..

గురుకులం కాస్త రహదారికి దూరంగా ఉండటంతో రాకపోకలు సాగించడం కష్టంగా ఉందనే భావనతో ఇప్పటికే 5, 6, 7 తరగతులకు చెందిన బాలికలను కరుణపురం తరలించారు. ప్రస్తుతం 8, 9, 10వ తరగతి విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలలోనే ఉంటున్నారు. వారిని కూడా ఇతర ప్రాంతాలకు తరలించి ఈ భవనంలో లా కళాశాల ఏర్పాటు చేయాలనే సంకల్పంతో అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ సోమయాజులును 'సాక్షి' వివరణ కోరగా తరలింపు వాస్తవమేనని స్పష్టం చేశారు. ఈక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి గురుకులం తరలిపోకుండా చూడాలని కాజీపేట వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

దర్గాలో ఎమ్మెల్యే నాయిని ప్రార్థనలు

కాజీపేట రూరల్: కాజీపేట హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గాను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఈమేరకు అయనకు దర్గా పీఠాధిపతి ఖుస్రుపాషా స్వాగతం పలికి దర్గా వద్దకు తోడ్కొని వెళ్లి చాదర్ కప్పించి, పూలు వేసి కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయశ్రీ, మాజీ కార్పొరేటర్ అబుబక్కర్, నాయకులు మిర్జాబేగ్, యూనుస్, ఖాజా సైదులు, సింగారపు రవిప్రసాద్, అమర్, మట్టాడ కుమార్, అజిత్‌పాషా, భూపాల్‌రెడ్డి, మోడెం సమ్మయ్య, కునమల్ల రవీందర్, బోయ చందు, ఇంతియాజ్, మట్టాడ వేణు, ఎల్.శ్రీనివాస్, ఎల్.రవి, తాళ్ల శ్రీనివాస్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే, పీఠాధిపతి, నాయకులు

ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి సన్మానం

హన్మకొండ: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని గోర్ బంజారా సంక్షేమ సంఘం నాయకులు కలిశారు. హనుమకొండ బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సోమవారం గోర్ బంజారా సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాదావత్ బాలాజీ, ప్రధాన కార్యదర్శి నునావత్ రవీందర్, ఉపాధ్యక్షుడు బానోతు బాలు నాయక్, సభ్యులు గుగులోతు వినేష్, తేజావత్ ఫణికుమార్, బానోత్ భాస్కర్, భూక్య సిద్దు, బాదావత్ ప్రదీప్ కలిసి మొక్క అందించి సన్మానించారు.

రాష్ట్ర కమిటీలో శ్రీనివాస్‌కు చోటు



కాజీపేట: గౌడ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కాజీపేట మండలం మడికొండ గ్రామానికి చెందిన బుర్ర శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో శ్రీనివాస్ ఎంపికను రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రకటించారు.

బెస్ట్ కార్యదర్శిగా అనంత్‌కుమార్



విద్యారణ్యపురి: సైకిల్ వాకర్స్ అసోసియేషన్ జిల్లా 303 ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాలకుగాను హనుమకొండకు చెందిన పులివెంట్ల అనంత్‌కుమార్‌ను ఇటీవల విశాఖ పట్టణంలో వాకర్స్ ఇంటర్నేషనల్ కాన్వెన్షన్లలో బెస్ట్ కార్యదర్శిగా ఇంటర్నేషనల్ అధ్యక్షుడు డాక్టర్ రవీంద్ర ప్రకటించారు. ఈమేరకు అనంత్‌కుమార్‌కు అవార్డు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, సైకిల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి సోమవారం సన్మానించారు.

ఎగ్జిబిషన్ పోటీల్లో ఎల్బీ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

రామన్నపేట: ఆలిండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ సొసైటీ స్పోర్ట్స్ మీట్‌లో ఎల్బీ కళాశాల విద్యార్థులు పలు క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్.రావు తెలిపారు. సూర్యాపేట జిల్లాలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బాలురు, బాలికల క్రీడా విభాగాల్లో 400 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్‌మెడల్, 100 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు సెక్రటరీ రాజేందర్, చైర్మన్ నిరంజన్, వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్‌రెడ్డి, పీడీ ప్రభాకర్ అభినందించారు.

అన్వర్‌కు సేవారత్న అవార్డు



నయీంనగర్: హనుమకొండకు చెందిన అయాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ.అన్వర్‌కు హైదరాబాద్‌కు చెందిన శ్రీవాగ్దేవి వాద్య సంగీత కళానృత్య సంస్కృతి సంస్థ ప్రతినిధులు సేవారత్న అవార్డును అందజేశారు. దశాబ్ద కాలంగా అన్వర్ చేసిన అనేక సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డు ప్రదానం చేశారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా కొనసాగిన అజీజ్‌ఖాన్, డైరెక్టర్ సముద్రాల మధుకు గ్రంథాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. హనుమకొండలోని జిల్లా గ్రంథాలయంలో సోమవారం జరిగిన వీడ్కోలు సమావేశానికి హాజరైన అజీజ్‌ఖాన్, మధును సన్మానించారు. గ్రంథాలయ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కమిటీ చేసిన సేవలను సిబ్బంది కొనియాడారు. కార్యక్రమంలో లైబ్రరీ సెక్రటరీ శశిజాదేవి, డిప్యూటీ లైబ్రేరియన్ కరుణకుమారి, సిబ్బంది సంతోష్, కుమారస్వామి, మల్సూర్, పురుషోత్తం, రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



అజీజ్‌ఖాన్, మధును సన్మానిస్తున్న లైబ్రరీ సిబ్బంది

ఫ్రెండ్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యవర్గం

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గకు చెందిన ఫ్రెండ్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మేడారంలో కార్పొరేషన్ 16వ వార్షికోత్సవ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా లకుం భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా సిద్దోజు శ్రీనివాస్, కోశాధికారిగా మామిడి శ్యామ్‌సుందర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ సభ్యులు గోపిరెడ్డి, రజినీకాంత్, మామిడి రమేష్, రాజేందర్, అర్జున్, రమేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఆర్థిక చేయూత



నగదు అందజేస్తున్న అరూరి రమేష్

హసన్‌పర్తి: జాతీయ స్థాయి తంగ్ - తా మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ కనబరిచిన వంగపహాడ్ పాఠశాలకు చెందిన పీ.హర్షిత, ఎస్.అక్షితకు మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆర్థిక సాయం అందజేశారు. హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో వారికి రూ.10వేలు అందించారు. అలాగే, క్రీడాకారులకు రూ.2వేలను 2వ డివిజన్ కార్పొరేటర్ రవినాయక్ పంపిణీ చేశారు. జనవరి 11నుంచి 17వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో ఇరువురు క్రీడాకారులు పాల్గొననున్నారు. కార్యక్రమంలో 2వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జంగా కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు దోమ కుమార్, పసుల దాస్, రాజయ్య, రంజిత్, శ్యామ్ పాల్గొన్నారు.

కేయూ ఏబీవీపీ కార్యవర్గం



ప్రశాంత్, అధ్యక్షుడు



శ్రావణ్, సెక్రటరీ

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని న్యూబాయ్స్ హాస్టల్‌లో ఏబీవీపీ కేయూ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఏబీవీపీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేయూ ఏబీవీపీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొక్కుల ప్రశాంత్, సెక్రటరీగా బోండ్ల శ్రావణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్, అశోక్, నవీన్, చరణ్, రాజ, లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీలుగా రాజు, అజయ్, రఘు, సాయి, ప్రకాశ్, యశ్వంత్, శివ ఎన్నికయ్యారు.

మీడియా పాయింట్లకు ఆర్థిక సాయం

నయీంనగర్: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పరిధిలోని కాజీపేట మీడియా పాయింట్ అధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, హసన్‌పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడు కిషోర్, ప్రధాన కార్యదర్శి బాబుకు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య ఆర్థిక సాయం కింద చెక్కులు అందజేశారు. ప్రెస్ క్లబ్‌లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు మీడియా పాయింట్ల నిర్వహణకు నెలకు 10.వేలు ఆర్థిక సాయం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నుంచి ఇస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



చెక్కు ఇస్తున్న ప్రెస్ క్లబ్ కమిటీ ప్రతినిధులు

ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

కాజీపేట: ఎమ్మార్పీఎస్ కాజీపేట మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రాజారపు క్రాంతి మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఇనుగాల రాజు, ఉపాధ్యక్షులుగా వస్కుల ప్రణయ్, మంద ప్రశాంత్, గడ్డం శివ, ప్రభుకుమార్ ఎన్నికయ్యారు. ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్, ఉమామహేష్, స్వరాజ్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

దివ్యాంగుడిని దాతలు ఆదుకోవాలి



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

హన్మకొండ కల్చరల్: విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అభ్యుదయ సంఘం (వోపాస్), విశ్వబ్రాహ్మణ పరపతి సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగుడికి ఆర్థిక సాయం అందజేశారు. దాతలు దివ్యాంగుడిని ఆదుకోవాలని కోరారు. ఈమేరకు కేయూ యూనివర్సిటీ మొదటి గేటు సమీపంలోని పడకంటి రాంచందర్‌కు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పరపతి సంఘం అధ్యక్షుడు సిద్దోజు విద్యాసాగర్, సభ్యులు సోమవారం రూ.11,500 అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవాచారి, కోశాధికారి మట్టెవాడ బ్రహ్మాచారి, ఉపాధ్యక్షుడు శ్రీపాద సుధాకర్‌రావు, కార్యవర్గ సభ్యులు జయసేన, చక్రపాణి, సూర్యప్రకాష్, రాజ్‌కుమార్, రాజయ్య, సత్యనారాయణ, విద్యాసాగర్, సారంగపాణి, ఆంజనేయులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముడి అక్షింతల పంపిణీ

వరంగల్: ఏనుమాముల బాలాజీనగర్ హనుమాన్ టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేశారు. పస్తం రాము, కరంచంద్, బద్రు, శంకర్, రాజు, రాజేష్, రమేష్, సారంగపాణి, కుమారస్వామి పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్‌లో..

నయీంనగర్: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌కు అక్షింతలను విశ్వహిందూ పరిషత్ మహానగర కార్యదర్శి శ్రీరాం ఉదయ్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి సదయ్య, సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



కాజీపేట అర్బన్: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తం సూచించారు. కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలో సోమవారం పలు మొక్కలను నాటి ఆయన మాట్లాడారు. విద్యార్థులకు ప్రశాంత వాతావరణాన్ని అందించేందుకు పాఠశాల ఆవరణలో విరివిగా మొక్కలు నాటాలని కోరారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రతినెలా ఒక పాఠశాలను ఎంపిక చేసి మొక్కలు నాటుతున్నట్లు వివరించారు. జిల్లా రెవెన్యూ అధికారి గణేష్, శ్రవణ్‌కుమార్, రాజయ్య, పాఠశాల హెచ్ఎం మనోజ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ నమోదును వేగవంతం చేయండి

హసన్‌పర్తి: ప్రజాపాలనలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జెడ్పీ సీఈఓ ఎస్.వెంకటేశ్వర్‌రావు సూచించారు. హసన్‌పర్తి మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయాల్లోని దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆపరేటర్లకు సూచించారు. ఈనెల 17వ తేదీలోపు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓ రవిబాబు, డిప్యూటీ తహసీల్దార్ రహీం, ఆర్ఐ కుమారస్వామి, ఏపీఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ప్రక్రియను పరిశీలిస్తున్న వెంకటేశ్వర్‌రావు

కేయూ హాస్టళ్ల అవినీతిపై విచారణ చేయించాలి



మాట్లాడుతున్న మంద శ్రీకాంత్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ హాస్టళ్లలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, బీఎస్ఎఫ్ కేయూ అధ్యక్షుడు కళ్లెపెల్లి ప్రశాంత్ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలో ఆయా విద్యార్థి సంఘాల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లుగా హాస్టళ్ల కేంద్రంగా జరుగుతున్న అవకతవకలపై న్యాయ విచారణ చేయించాలని సూచించారు. నాణ్యతలేని పాలు, పెరుగు, కిరాణ సామాన్లు పంపిణీ చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు అనుకూలమైన వారికే కాంట్రాక్టులు అప్పగించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ కేయూ అధ్యక్షుడు హథిరాం, బాధ్యులు స్టాలిన్ జస్వంత్, రోహిత్, బీఎస్ఎఫ్ నాయకులు మధు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితం చిత్తు

మడికొండ: మత్తు పదార్థాలతో జీవితం చిత్తవుతుందని, వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని ఏఎస్సై దివాకర్ సూచించారు. డ్రగ్స్, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని మడికొండ పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ద్వారా అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. విద్యార్థి దశలో చదువుపై శ్రద్ధ వహించి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జయరాజ్, పాఠశాల హెచ్ఎం సంధ్యారాణి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సంక్షిప్తంగా

కాజీపేట ఎస్సైగా లవన్ బాధ్యతల స్వీకరణ

కాజీపేట: కాజీపేట నూతన ఎస్సైగా లవన్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ టాస్క్‌ఫోర్స్‌లో సుమారు రెండేళ్లుగా ఎస్సైగా పనిచేస్తున్న ఆయనను బదిలీ చేస్తూ సీపీ అంబర్ కిశోర్‌ఝా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

'లేబర్ కమిషనర్'ను సస్పెండ్ చేయాలి

హన్మకొండ అర్బన్: ఏకపక్ష నిర్ణయాలతో కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న జాయింట్ లేబర్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని బాధిత కార్మికుల పక్షాన ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాడ్ చేశారు. ఈమేరకు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సూర్యం, కొత్తపల్లిరవి, గంట శ్రీను, కుమారస్వామి, శ్రీధర్, రమేష్, నర్సింహారావు తదితరులు ఉన్నారు.

ఫుడ్ సేఫ్టీ అధికారులపై చర్య తీసుకోవాలి

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ నాయకులు కోరారు. ఈమేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆహారం కల్తీ విషయంలో పలుమార్లు ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందించడం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో దొగ్గెల తిరుపతి, నాయకులు ఉన్నారు.

వరంగల్ ఎంపీగా అవకాశం ఇవ్వాలి

హన్మకొండ: వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి తనకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వాలని పార్టీ నాయకుడు డాక్టర్ బైరి నిరంజన్ కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, హనుమకొండలో బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్‌ను వేర్వేరుగా కలిసి వినతి పత్రాలు అందించారు. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీలో పని చేయడంతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా చురుకుగా పాల్గొన్నానని గుర్తుచేశారు.

వైద్యులు సేవా దృక్పథంతో పనిచేయాలి

ఖిలా వరంగల్: వైద్యులు సేవా దృక్పథంతో పనిచేయాలని అభయాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ కర్నె రవీందర్ కోరారు. ఈమేరకు వరంగల్ విశ్వనాథ కాలనీలోని అభయాంజనేయ స్వామి ప్రాంగణంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఆకారపు రాజగోపాల్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రవీందర్ హాజరై మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వైద్య పరీక్షలు చేసుకున్న ప్రజలకు మందులు అందజేశారు. కార్యక్రమంలో చలమల సత్యనారాయణ, వద్దకొండ జగన్నాథం, కూచన దేవేందర్, గర్నెపల్లి కోటేశ్వర్, పేర్న భరత్, గంగు సతీష్ శర్మ, సాంబయ్య పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

ఖిలా వరంగల్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందని కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్‌రాజ్, సామాజిక వేత్త మేరుగు అశోక్ తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖిలా వరంగల్ క్రీడామైదానంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో రేణుకుంట్ల శివ, గడ్డం రవి, అంకం సత్యం, బేర కిషన్, నాగుల రవిసాగర్, లడ్డు, ఎర్ర సాయిరామ్, సుంచు శ్రవణ్, సతీష్, అనిల్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మామునూరు: వరంగల్ 17వ డివిజన్ గాడిపెల్లిలో బీఆర్ఎస్ యువనేత పసునూరి రాజు, పసునూరి ఉప్పలయ్య ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులను స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు సోమవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జనుపాల రాంబాబు, పసునూరి వీరస్వామి, భాస్కర్, రమేష్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ డైరీ ఆవిష్కరణ



హన్మకొండ అర్బన్: తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ -2024 డైరీ, క్యాలెండర్లను కలెక్టర్ సిక్తాపట్నాయక్ కలెక్టరేట్‌లో సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, అసోసియేషన్ నాయకులు సీతారాం, కృష్ణమూర్తి, బ్రహ్మయ్య, వీరన్న, ప్రభాకర్, సత్యనారాయణ, విద్యాదేవి, సమ్మయ్య, సిద్ద రాజయ్య తదితరులు ఉన్నారు.

టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్..



విద్యారణ్యపురి: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర -2024 డైరీ, క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఆవరణలో డీఈఓ వాసంతి సోమవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు మైస శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్, రాజేష్, వెంకటేశ్వర్‌రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి భీమళ్ల సారయ్య, బాధ్యులు ఉమేష్, చక్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రికి సన్మానం

కేయూ క్యాంపస్: రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ గాదె సమ్మయ్య హైదరాబాద్‌లోని సచివాలయంలో ఈనెల 7న కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.